# మొండి మేస్త్రి

డాక్టర్ నక్కా విజయరామరాజు



భట్టిప్రోలు కథలు

చెరుకుపల్లి నుండి కనగాల, భట్టిప్రోలును కలుపుతూ రేపల్లె వెళ్ళే తారురోడ్డది. గౌండ్ల అర్జునయ్య ఇంటికి కూతవేటు దూరంలో కనగాల పెద్దకాల్వ కొత్త వంతెన దగ్గర ఊరి జనమంతా గూమిగూడారు.

''నిన్న పొద్దున్న ఈదారెంట శివలింగపాలెం వెళ్ళా! నిన్నలేదే?'' ఆశ్చర్యంగా అడుగుతున్నాడు అట్లాస్ సైకిల్ హ్యాండిల్‌కి, వెనక క్యారేజీకి అరటి గెలలు కట్టుకుని ఊరూరు తిరిగి అమ్ముకునే అరటిపండ్ల శివయ్య.

''అవును బాబాయ్ నిన్న పార్వతి టాకీస్‌లో మొదటాట గులేబకావళి కథ చూసొచ్చిందీ దారెంటేగా?!' రాత్తిరిలేదే? పాతాళభైరవి సిన్మాలో మాయామహల్లాగా తెల్లారి పాటికి ఎట్టా వచ్చిందబ్బా?!'' అంటూ తెగ ఆశ్చర్యపోతూ పక్కనే రిక్షా ఆపిన కోటేసుని అడుగుతున్నాడు అంగలకుదురు కొండయ్య.

''అవునండీ బలే గమ్మత్తుగా ఉందే!'' తలాడించాడు కోటేసు.

అక్కడే డేగిశా దించి అందరికీ గాజుగ్లాసుల్లో సేమ్యా పోసి ఇస్తున్నాడు భట్టిప్రోలు నుండి వచ్చే బుడే సాయిబు. 'ఠీక్... భోలే.. కల్ నైతా' అంటూ ఖాళీగ్లాసులు, డబ్బులు తీసుకుంటున్నాడు. ఆయన సేమ్యా డేగిశా దాదాపు సగం ఖాళీ అయిపోయింది.

వేమవరం నుండి సైకిల్ మీద ఐసుఫ్రూటులమ్మే సుందరం ఐసు పెట్టే ఖాళీ అయిపోయి ఇంకో పెట్టే తేవడానికి భట్టిప్రోలు వెళ్ళిపోయాడు. అక్కడ జేరిన జనమంతా తలో రకంగా మాట్లాడుకోసాగారు. చెరువు కట్ట మీద నిలబడి కొత్తగా ఏర్పడ్డ ఆ చెరువును కట్టమీదున్న కొబ్బరి మొక్కలను చూస్తున్నారు. కొంతమంది ఆడోళ్ళు ఇదేమీ పట్టించుకోకుండా పడమట దిక్కున బట్టలు ఉతుక్కుంటున్నారు. పదిమంది దాకా పిల్లలు కేరింతలు కొడ్తూ చెరువులో ఈతలేస్తున్నారు.

నిన్నటి దాకా అక్కడ పెద్దబ్బాయి గారి పదెకరాల మాగాణి పొలం ఉండేది. తెల్లారేసరికి చెరువుంది అక్కడ. ఈ వార్త చుట్టుపక్కల ఊర్లలో గుప్పుమంది. అంతే జనమంతా రావణదాడిలాగా అక్కడికి రాసాగారు. ఆ చెరువును చూసిన వాళ్ళు చూసిపోతుంటే వచ్చేవాళ్ళు వస్తున్నారు. ఆ రద్దీకి రోడ్డుమీద బండ్లు, రిక్షాలు, లారీలు, బస్సులు ఆగిపోయినయి. అక్కడంతా గోవాడ తిరణాళ్ళ లాగా తయారైంది. ఈ మాయ ఏమిటో తెలీక జనం తెగ ఆశ్చర్యపోతున్నారు.

''లోకంలో ఇట్టాటి వింతలు విశేషాలు జరుగుతాయని బ్రహ్మంగారెప్పుడో చెప్పాడు. వెంపలి చెట్లకు నిచ్చెన్లేసే జనం పుడతారని...వైర్లు లేకుండా దూరదేశంలో ఉన్నోళ్ళతో మాట్లాడతా రనీను... తుఫాను, భూకంపాలు, వరదలు వచ్చి వేలకు వేలు జనం నశించిపోతారని...ఇట్టాటి మాయలు ఇంకెన్నో జరుగుతాయని బ్రహ్మంగారు కాలజ్ఞానంలో బోధించారని'' పెద్దింటి సుబ్బయ్య చెబుతుంటే కొంతమంది ఈయన చుట్టూ జేరి ఆశ్చర్యంగా వింటున్నారు. చుట్టుపక్కల ఊర్ల నుంచి కూడా జనం గుంపులు గుంపులుగా రాసాగారు.

ఇళ్ల స్థలాల కోసం పదేళ్ళ కిందట అర్జీలు పెట్టుకున్నారు ఊరిజనం. ఊరికి దగ్గరగా రోడ్డుపక్కన అన్నింటికి వసతిగా ఉంటుందని పెద్దబ్బాయి గారి పదెకరాల పొలాన్ని శాంక్షన్ చేశారు. ఆయన వందెకరాల మోతుబరి. వారం రోజుల్లో కలెక్టర్ కత్తి చంద్రయ్యగారే స్వయంగా వచ్చి పట్టాలిస్తారనుకునే టయానికి పంటపొలం చెరువులాగా ఎలా మారిందో అర్థంగావటం లేదు. వింతలు విశేషాలు ఎప్పుడోగానీ జరగని మావూరి జనానికిదొక గొప్ప కాలక్షేపమై పోయింది.

అప్పుడే అక్కడికొచ్చిన కౌతరపు రాఘవులు తమకు శాంక్షనైన ఇళ్ళ స్థలంలో చెరువు ఉండటం చూసి ఆశ్చర్యపోయాడు. దాని గురించి అక్కడున్న జనాన్ని ఎవర్నడిగినా ఏమీ చెప్పలేకపోయారు. ఇహ లాభం లేదని పదిమంది పెద్దమనుష్యుల్ని వెంటబెట్టుకొని అట్నుంచటే కలెక్టరు గార్ని కలవడానికి గుంటూరెళ్ళిపోయాడు.

నలుగురు పెద్దమనుష్యుల్ని, ఇరవై మంది కుర్రోళ్ళని వెంటేసుకుని మేస్త్రీ సూరింటి కొచ్చాడు కౌతరపు రాఘవులు. రెండు వందల మందికిపైగా కుర్రోళ్ళు లుంగీలు మోకాళ్ల దాకా ఎగ్గట్టి బీడీలు తాగుతూ హడావిడిగా మేస్త్రీ సూరి ఇంటి ముందు తిరుగుతున్నారు. తట్టలు, బుట్టలు, గడ్డపారలు, పలుగులు, గుట్టలు గుట్టలుగా పడున్నాయి అక్కడ, చుట్టుపక్కల ఇళ్లల్లోంచి మసాలాలు నూరుకుంటున్నారు. అక్కడంతా పండగ వాతావరణంలాగా ఉంది. పాతిక మందినొక ముఠాగా కట్టి...''రేయ్ మీరంతా అడవుల దీవికి పొండి ఆడ చేపల చెరువు తవ్వాల...మీ లెక్కాడొక్కా అంతా దోనె సుబ్బారావు సూత్తాడు'' అంటూ వారిని గ్రూపుగా చేసి సుబ్బారావుకు అప్పగించాడు.

''రేయ్ మీరంతా తుమ్మల దగ్గర బొందలగరువు పొండి...అక్కడ కొత్త కాలవ తవ్వాలి.'' అంటూ ముప్పైమందిని ముఠాకట్టి కర్రి పెంటయ్యా కప్పజెప్పి పంపాడు. అట్టా కుర్రోళ్ళందర్నీ తలోదారి పంపేదాకా ఆగాడు కౌతరపు రాఘవులు.


ఏ ఉపోద్ఘాతం లేకుండానే.. ''సూరీ! నీకిదేమన్నా బాగుంగా?'' అన్నాడు సిగరెట్టు దమ్ములాగి–

''దీనికి బాగోపోడానికేముంది మామా! అక్కడ కాలవలు తవ్వాల... ఇక్కడ చెరువులు తవ్వాల..ఆపైన పూడికలు తియ్యాల... ఆపని మీదే కుర్రోళ్ళని పంపుతున్నా..మా బతుకులే మట్టి బతుకులు.. మా పనే మట్టి పని..దీంట్లో బాగోపోడానికేముంది మామా!'' అంటూ పక్కనే ఉన్న వంగర వీరయ్యనడిగాడు సూరి!

నులకమంచాలు వాల్చాడు. ఇద్దరూ ఎదురెదురుగా కూర్చున్నారు. ఇంకో సిగరెట్టు కౌతరపు రాఘవులకిచ్చాడు సూరి. ఇద్దరి సిగరెట్లు ముట్టుకున్నాయి. మిగిలినోళ్ళంతా నిలబడి చూస్తున్నారు.

''అది కాదురా...మేమంతా కలిసి ఇళ్ళ స్థలాల కోసం పెట్టుకున్న పొలాన్ని రాత్తిరికి రాత్తిరే చేపల చెరువు చేసి పారేశావే? ఇదేమన్నా బాగుందా?'' అన్నాడు రాఘవులు.

'ఓస్! అదా సంగతి! మీరంతా కలిసి దాన్ని ఇళ్ళస్థలాల కోసం పెట్టుకున్నారని నాకు నిజంగా తెల్దు బాబాయ్! మాట వరసకైనా ఓ ముక్క నాతో చెప్పుండాల్సింది. వ్యవహారం ఇందాకా రాదు'' సిగరెట్టు ముక్క చివరి దమ్ము లాగిపడేసి మొన్న అర్జెంటుగా పెద్దబ్బాయిగారు పిల్చి ''ఒరేయ్ సూరీ నువ్వు ఏం చేత్తావో నాకనవసరం మన కనగాల రోడ్డునున్న పదెకరాల మాగాణ్ణి చేపల చెరువు చెయ్యాలిరా.. అర్జంట్'' అంటూ నన్ను తొందరచేస్తే అప్పటికప్పుడు పెద్దారం, అద్దేపల్లి, జిల్లేపల్లి, ధూళిపూడి, కనగాల, కోడిపర్రు, భట్టిప్రోలు నుంచి కుర్రోళ్ళనందర్నీ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో పిలిపించి పనికానిచ్చా. పొలం అయితే ఆయనే పండించుకునేవాడు... చెరువయితే



## అసలు నేరస్తులు!



ఎట్టకేలకు డచ్ పోలీసులు నేరస్తుల్ని గుర్తించారు! ఆమ్‌స్టర్ డామ్‌లో ఒక సర్కస్ నుండి పదిహేను ఒంటెలు, రెండు జీబ్రాలు, కొన్ని కోతులూ, పందులూ మూకుమ్మడిగా తప్పించుకు పారిపోయాయి. నగరమంతా షికారు కొట్టే యోచనలో అన్నీ తలో దిక్కుకూ బయల్దేరాయి. అయితే వాటి స్వేచ్ఛ ఎంతోసేపు నిలవలేదు. పెద్దగా దూరం పోకుండానే వాటిని పోలీసులు చుట్టు ముట్టారు. నయానో భయానో వాటిని ఒప్పించి లోపలకు నెట్టారు. తరువాత అవి అసలు బయటకెలా వచ్చాయా అని ఆరా తీస్తూంటే ఒక చోట సర్కస్ చుట్టూ రక్షణగా కట్టిన చెక్క కంచె విరిగి కనిపించింది. అక్కడ రెండు జిరాఫీలు అమాయకంగా తచ్చాడుతూ కనిపించాయి. అవే కంచెను విరగ్గొట్టి మిగతా జంతువులు పారిపోవడానికి కారణమయ్యాయని పోలీసులు నిర్ధారించారు.

అందరికీ ఉపయోగమేగా!'' అంటూ జరిగిందంతా వివరంగా చెప్పాడు సూరి.

''అరి సరేరా! మరి మా ఇళ్ళ స్థలాల మాటేంటి? చెరువులో, పండ్ల తోటల్లో ఉంటే ఇళ్ళస్థలాలివ్వడం కుదరదన్నాడే కలెక్టరు గారు... ఇప్పుడెట్టా నువ్వే ఏదన్నా ఉపాయం చెప్పి పుణ్యం కట్టుకోరా'' అడిగాడు పక్కనున్న వీరయ్య.

ఇంకో చార్మినార్ సిగరెట్టు ముట్టించాడు సూరి. గట్టిగా దమ్ములాగాడు. ''ఎంతైనా... మనం మనం ఒకటేగా మామా! మీకు ఇళ్ళ స్థలాలు అక్కడే కావాలంటే ఒక్కటే మార్గం. ఈ రాత్తిరికి రాత్తిరే ఆ చెరువును పొలం చేసిపారేద్దాం... పెద్దబ్బాయి గోరు దాన్ని చెరువు చెయ్యడానికి ఇంతిచ్చాడు' అంటూ సిగరెట్టు నోట్లో నుంచి తేసి ఐదు వేలు చూపించాడు... మీరు కూడా ఇంతిసే రాత్తిరికి రాత్తిరే మూడో కంటికి తెలికుండా పనికానిత్తా.. అడ్వాన్సుగా ఓ వెయ్యి కొట్టండి... కుర్రాళ్ళు గొంతు తడిస్తే గానీ పనిలోకి దిగారు. మిగిలిన పైకం పనయినాక చూసుకుందాం'' అన్నాడు సూరి.

''అంత పైకం మ న ద గ్గ రె క్క డి ది రా?'' అంటూ గొణుక్కుంటూ వెళ్ళిపోయారు రాఘవులు, ఆయన వెంట వచ్చిన మనుషులు.

* * *

సూరికి చదువబ్బలేదు గానీ పనబ్బింది. పనికన్నా పది మందిని గుంపు కట్టి ఎంత పనైనా చిటికెలో చేయించే ఒడుపు తెలిసింది. అప్పట్నుంచి సూర్య నారా యణల్లా ముఠామేస్త్రీ సూరి అయ్యాడు. ఊర్లోనే కాదు చుట్టు పక్కల ఊర్లలో ముఠామేస్త్రీ సూరి అంటే తెలీని మనిషంటూ లేడు. సన్నగా పొడుగ్గా ఒక పక్కకి వంగిపోయి నట్టు నడిచే సూరి అందర్నీ ఏదోక వరుసతో కలిపి పలకరించేవాడు. ఎప్పుడూ చార్మినార్ సిగరెట్టు చేతివేళ్ళ మధ్య కాలుతూ ఉండాల్సిందే! వరినాట్ల దగ్గర్నుంచి, కోతలు కోసి కుప్పనూర్పిళ్ళు అయిపోయేదాకా వరి చేలోకి ఎంతమంది కూలీలు కావాలో ముఠాలు కట్టి పంపేవాడు. వ్యవసాయ పనులప్పుడు రైతులే స్వయంగా సూరి ఇంటికొచ్చి కూలీ మాట్లాడు కొని బయానాలు ఇచ్చేవాళ్ళు. ఇహ ఊర్లో కుర్రోళ్ళే కాదు, చుట్టుపక్కల ఊర్ల కుర్రాళ్ళక్కూడా సూరి మాటే మంత్రం. ఎండా కాలంలో పంట కాలువలు తవ్వడం, చెరువుల్లో మట్టిపూడిక తియ్యడంతో క్షణం తీరికుండేది కాదు మగాళ్ళకు. రేపల్లె చుట్టుపక్కల సముద్రాన్ని ఆనుకుని ఉన్న ఊర్లలో ఉన్న చెరువులు సగానికిపైగా సూరి ముఠావాళ్ళు తవ్వినవే! చేపల చెరువుల మీద లాభాలు బాగా వస్తున్నాయని చాలా మంది రైతులు వ్యవసాయ పనులయిపోగానే పడమట వైపు కూలీల కోసం రైతులు వచ్చేవాళ్ళు. ముఠాలు కట్టి ఎవరికెంత మంది కూలీలు కావాలో అంత మందిని పంపేవాడు. వాళ్లంతా దీపావళి పండక్కి వచ్చేవాళ్ళు కాదు.

కొత్తగా ఊరి ప్రెసిడెంట్‌గా గెలిచిన మాచెర్ల సీతారామయ్యకి ఊరును బాగుచేద్దామని చాలా ఉత్సాహంగా ఉండేది. వానాకాలం వచ్చిందంటే చాలు.. కనగాల రోడ్డుకున్న గౌండ్ల అర్జునయ్య ఇంటి నుంచి ఊర్లో కరణం గారింటి దాకా రావాలంటే మోకాలి లోతు బురద. ఇహ సైకిళ్ళు, రిక్షాల మాటా ఎత్తనవసరం లేదు. ఊరికి బస్సులు తీసుకురావాలని ప్రెసిడెంటు సీతారామయ్యకి ఉత్సాహంగా ఉండేది. మెయిన్ రోడ్డు నుంచి ఊర్లోకి కంకర రోడ్డు వేయిస్తే బస్సు సర్వీసు నడుపుతామని చెప్పాడు తెనాలి బస్ డిపో మేనే జర్. ఆ రోడ్డు పనికి పూనుకున్నాడు ప్రెసిడెంటు. ''ఊర్లోకి బస్‌లు వస్తే రోడ్ల మీద పొడుగులు పెట్టుకోవడం ఇబ్బంది కదా!'' అని పద్మసాలిలను ఎగదోశాడు ఓడిపోయిన ప్రెసిడెంటు గుంటుపల్లి కోలయ్య. ఏదోలా కష్టపడి రోడ్డు శాంక్షన్ చేయించి కంకర, గ్రావెల్ తోలించాడు మాచెర్ల సీతా రామయ్య. నాసిరకం పనులు చేయిస్తున్నాడని ఎగస్పార్టీ వాళ్ళు పిటిషన్లు పెట్టారు. దాంతో పనులు ఆగిపోయినయ్. కాలుకేస్తే వేలుకి, వేలు కేస్తే కాలుకేసి ఒక్క పని జరగకుండా మోకాలడ్డం పెట్టసాగారు. ఏ పనీ జరక్కుండా ప్రెసిడెంట్ కాళ్ళు, చేతులు కట్టేశారు. ఆ ఏడాది పంచాయతీలో చెయ్యాల్సిన పనులన్నీ ఆగిపోయినయి. బడ్జెట్ మిగిలిపోయింది. గుడ్డి కన్ను ఉన్నా ఒక్కటే ఊడినా ఒక్కటేననుకొని రాజీనామా చేద్దామనుకున్నాడు సీతారామయ్య. సలహా కోసం మొనగాడి రామస్వామి (మొదటిసారి చుట్టుపక్కల ఊర్లలో వితంతు వివాహం చేసిందీయనే. ముందు వ్యతిరేకించినా తర్వాత ఆయన్ను అందరూ మొనగాడి పనిచేశాడని..మొనగాడు రామస్వామి అని పిలిచేవాళ్ళు) దగ్గరకెళ్ళాడు. తన బాధంతా వెళ్ళబోసుకున్నాడు. అపోజిషనోళ్ళు ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతోందీ చెప్పాడు. ఊరును ఎన్ని రకాలుగా బాగుచేద్దామనుకున్నదీ ప్రణాళికంతా వివరంగా చెప్పాడు.

''అయినదానికి, కానిదానికి ఆ కోటయ్య ముఠా మోకాలడ్డుతున్నారు బాబాయ్.. రాజీనామా చేసి పారేత్తా''నంటూ కాగితం రాసి ఆయన చేతిలో పెట్టాడు ప్రెసిడెంటు సీతారామయ్య.

ప్రెసిడెంటు చెప్పిందంతా ఓపిగ్గా విన్నాడు మొనగాడు రామస్వామి. ''ఓసోస్ ఇంతదానికే రాజీనామా దాకా ఎందుకురా అబ్బాయ్? దేనికైనా ఉపాయం ఉండాలి... ఉపాయం లేనోన్ని ఊర్లోంచి ఎల్లగొట్టమన్నారందుకే! ఓసారి ముఠామేస్త్రీ సూరిని నా దగ్గరకు పంపు... ఆ రోడ్డు పని చిటికెలో అయ్యే మార్గం చెబుతా'' అంటూ రాజీనామా కాగితాన్ని చింపి ముక్కలు చేశాడు మొనగాడు రామస్వామి.

దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఊరికి, పల్లెకు మధ్యనున్న పదెకరాల బంజరు భూమిని పల్లె జనానికి ఇళ్ళ స్థలాల కింద పట్టాలిచ్చారు. అది పల్లపు పొలం. వానాకాలం వచ్చిందంటే బంగాళాఖాతం ...ఎండాకాలం తుంగచెరువు, దాన్ని పూడ్చి అక్కడ ఇల్లు క ట్టుకోవాలంటే మనిషెత్తు మట్టి నింపితే గానీ నిట్టాడు నిలబడదు. పల్లెలోనే ఇరుకిరుగ్గా ఒక్కో ఇంట్లో రెండు, మూడు కాపురాలుండసాగారు. ఆ బంగాళాఖాతంలో ఎవరు మట్టి నింపుతారో

ఎప్పుడు పిల్లగాళ్ళు ఇల్లు ఏసుకుంటారోనని ఆశగా ఎదురుచూసేవాళ్ళు పెద్దవాళ్ళు. ఎలక్షన్లప్పుడు ఓట్ల కోసం ఏ రాజకీయ నాయకుడొచ్చినా ముందుగా చెప్పేమాట–''మేం గెలవగానే ఆ బంగాళాఖాతం పూడ్చి మీకందరికీ డాబా ఇళ్ళు కట్టిస్తామని''– పంచాయితి, అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్లు వస్తున్నాయి పోతున్నాయి. నాయకులు మారుతున్నారు...పార్టీలు మారుతున్నాయి కానీ వారి బతుకులు మాత్రం పూరి గుడిసెల్లో అట్టాగే కొడిగట్టుకు ఉన్నాయ్!

భట్టిప్రోలులో రైలు దిగి సామాను, భార్యాపిల్లల్తో రిక్షా ఎక్కాడు నక్కా రాజారావు. గౌండ్ల అర్జునయ్య ఇంటి ముందరకు రాగానే ...''రిక్షా ఇక్కడ ఆపరా అబ్బాయ్.. ఊర్లోకి రిక్షాలు పోవుగా'' అన్నాడు.

''ఊర్లోకి రిక్షాలు పోవని ఎవురన్నారు పంతులు గారూ! ఈ మద్దెన తమరు ఊరికి రాలేదేమో? ఈడ్నుంచి ఊర్లో కరణంగారింటి దాకా అద్దంలాంటి కంకర రోడ్డు పడింది. అరికాలు మట్టవదు... ఇప్పుడు ఊర్లోకి తెనాలి, గుంటూరు, రేపల్లె నుంచి బస్సులు కూడా వత్తన్నాయండీ'' అంటూ హారన్‌కొడ్తున్న తెనాలి బస్‌కి సైడిచ్చాడు.

అద్దంలాంటి కంకర రోడ్డును చూసి ఆశ్చర్యపోయాడు రాజారావు.

''ఎన్ని నెలలు పట్టిందిరా అబ్బాయ్ ఈ రోడ్డెయ్యడానికి?'' అనడిగాడు రాజారావు.

''భలేవోరే... సంవత్సరాలు, నెలలా? రాత్తిరికి రాత్తిరే రోడ్డు పడిపోయిందండి పంతులుగారూ.. రోజులు రోజులు పనిసేత్తా వుంటే ఎగస్పార్టీ వాళ్ళు పిటిషన్లు పెట్టి పనాపెత్తరు కదండీ? అందుకే రాత్తిరికి రాత్తిరి మూడోకంటికి తెలికుండా రోడ్డు పడిపోయిందండి.. సూరి లేడండీ! అదే ముఠామేస్త్రీ సూరి.. ఆ ముఠా ఏసిందండీ రోడ్డు. ఆయనెంట వందల మంది కుర్రాళ్ళుంటారండీ...ఏ పనైన చిటికెలో అయిపోవాల్సిందే'' అని ఇంటి ముందు రిక్షా ఆపి సామాను దించాడు రిక్షా కుర్రాడు.

నక్కా రాజారావు అనంతపురం జిల్లా గోరంట్లలో హెడ్మాస్టర్‌గా పనిచేస్తూ ప్రతి ఏడాది ఎండాకాలం సెలవులకు భార్యపిల్లల్తో ఊరొచ్చేవాడు. ఆయనకి ఊరికానుకొని ఐదెకరాల మాగాణి పొలం ఉంది. కౌలుకు తీసుకున్నోళ్ళు పైసా ఇచ్చే వాళ్ళు కాదు. దాని మీద ఆదాయం లేకపోయినా ప్రతీ ఏడాది శిస్తు, మురుగుతీరు కట్టడం తప్పడంలేదు. అందుకే ఆ ఎండాకాలం అమ్మేద్దామని వచ్చిరాగానే మేస్త్రీ సూరికి కబురెట్టాడు రాజారావు. సూరి ఇంటికి రాగానే విషయమంతా చెప్పి ''ఏదో రేటుకి పొలాన్ని అమ్మేయ్‌రా'' అన్నాడు రాజారావు.


''బంగారంలాంటి పొలం అమ్మడం దేనికి పంతులుగారు. ఊరు పక్కచేను గొడ్డుగోదా పడి తినేస్తున్నాయని చెప్పి కౌలు డబ్బులు సరిగ్గా ఇవ్వడం లేదంటున్నారుగా. ఒక పని చేద్దాం చేపల చెరువు చేద్దాం. సంవత్సరానికి నికరంగా ఇరవై, ముప్పైవేలు వత్తయి. ఎవరికిచ్చినా మన సొమ్ము ఎటూ పోదూ. చేపల బేరగాల్లే వచ్చి సంవత్సరానికి ముందే అడ్వాన్సులిచ్చి చేప విత్తనం వేసుకుంటారు.

కాడిగల్లునున్న పప్పుల మారయ్య ఎకరం కూడా తీసుకోండి. రెండూ కలిపేసి చేపల చెరువు చేసిపారేస్తా'' ఆగి సిగరెట్టు వెలిగించాడు.. సముద్రం చుట్టుపక్కలున్న అడవుల దీవి, సింగుపాలెం, తుమ్మల, పూడిపర్కు, తిప్పల కుట్ట ఊర్లలో చెరువులన్నీ మనం తవ్వినవే పంతులుగారు... వాటిమీద రొయ్యలు, చేపలేసి బాగా సంపా దిత్తున్నారు రైతులు...డైరెక్టుగా కలకత్తాకు రోజూ ఎన్ని లారీలు వెళ్తున్నాయో తెల్సా....అక్కడ మన చేపలకు యమ డిమాండండి బాబూ!'' అంటూ చేపల చెరువుల మీద ఎంతెంత సంపాదిస్తున్నారో చెప్పాడు సూరి.

''అది సరేరా...మరి తవ్విన మట్టంతా ఎక్కడ పోయాలి?'' అంటూ డౌటుగా చూశాడు రాజారావు.

''ఆ సంగతి నాకొదిలేయండి... ఇంకోమాట... చెరువు తవ్వినందుకు పైసా ఇవ్వద్దు... పని చివరి రోజు రెండు పోటేళ్ళివ్వండి చాలు'' అంటూ లేచి వెళ్ళి పప్పుల మారయ్యని పిలుచుకొచ్చాడు. ఆయన ఎకరం పొలం కూడా అమ్మేశాడు సంతోషంగా. అప్పుడే రాతకోతల పనికూడా అయిపోయింది.

## మనమీదేనత్రోయ్... సరసి..



## మెరుపా? మరకా?

బట్టతలన్నాక నున్నగా ఉండడం సహజం. నున్నని ప్రదేశాలపై కాంతి పడి ప్రతిఫలించడం సహజం. అలా ప్రతిఫలించినపుడు బట్టతలపై మెరుపు ఏర్పడడమూ సహజమే. కాని బట్టతల మెరుస్తోందని పాస్‌పోర్ట్ ఇవ్వడానికి నిరాకరించడం మాత్రం విచిత్రం కదూ. ఇంగ్లాండు పౌరుడు ఇయాన్ డౌన్‌కు ఇలాంటి విచిత్రమైన అనుభవమే ఎదురైంది. నలభై రెండేళ్ళ ఈ బట్టతల వ్యక్తి పాస్ పోర్టు దరఖాస్తు చేసుకోవడానికి పాస్ పోర్టు ఆఫీసుకు వెళ్ళాడు. అక్కడ దరఖాస్తు ఫారాలు తీసుకుంటోన్న ఒక గుమాస్తా దరఖాస్తులో అతికించి ఉన్న ఇయాన్ డౌన్ ఫోటోలు చూసి, ''నెత్తి మీద ఏమిటా మరక'' అని అడిగాడు. బిత్తరపోయిన ఇయాన్ డౌన్ అదేమిటో వివరించాడు. ఆ గుమాస్తా చాలా ఖచ్చితమైన మనిషనుకుంటా, ''ఈ మరక చూస్తే కొన్ని దేశాలు మిమ్మల్ని లోనికి అనుమతించక పోవచ్చు. వేరే ఫోటోలు తీసుకు రండి,'' అన్నాడు. ఇయాన్ డౌన్ అది మరక కాదని, బట్టతలే అలా మెరుస్తోందని ఎంత వాదించినా ప్రయోజనం లేకపోయింది. చివరికి చేసేదేం లేక వెనక్కు మళ్ళాడు. మళ్ళీ ఫోటోలు తీయించుకుని వెళ్ళాడు. ఈ సారి మాత్రం బట్టతల మెరవకుండా జాగ్రత్త పడ్డాడు.



తెల్లారకముందే ధూళిపూడి, పెద్దారం, కనగాల, కోడిపర్రు, భట్టిప్రోలు, చినపులివర్రు, పెద్దపులివర్రు, లంకల నుంచి జనం తట్టలు, బుట్టలు, గడ్డపారలు, పొలుగులతో ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల మీద దిగిపోయారు. చెరువు తవ్వేవాళ్ళు తవ్వుతుంటే మట్టి తోలేవాళ్ళు ట్రాక్టర్ల మీద తోలుకెళ్తున్నారు. వారం రోజులకి ఆరు అడుగుల లోతు చెరువు తయారైపోయింది. ఊరికి పల్లెకి మధ్యనున్న పదెకరాల బంగాళఖాతం పూడిపోయి అక్కడ మనిషెత్తు మట్టిపడింది. చెరువు చుట్టుదిట్టంగా కట్టలుపడ్డాయి. ఆ రోజూ ఐదు మేకపోతుల్ని కోసి చెరువుకు బలిచ్చాడు నక్కా రాజారావు.

ఊరంతా మసాలా వాసనలతో ఘుమఘుమ లాడిపోయింది. మేస్త్రీ సూరిని కుర్రాళ్ళంతా సారాతో ముంచేశారు. ఊర్లో సారా పారింది.

ఎండాకాలం సెలవులయిపోగానే చెరువుని చేపల(సలగాల)సుబ్బారావుకి ఇరవై వేలకి కౌలుకిచ్చి అనంతపురం వెళ్ళిపోయాడు నక్కా రాజారావు. నెల రోజుల్లో మునుపటి బంగాళా ఖాతం మీద నిట్టాడిల్లు... రెండు దూలాల ఇల్లు లేచినయి. గుడి తిరణాల పున్నమికి గృహ ప్రవేశాలు చేసి సంజీవయ్యనగర్ అని పేరెట్టు కున్నారు. ఊరు పల్లె కలిసిపోయింది. పల్లెకు ముందు అంబేద్కర్ విగ్రహం కోసం దిమ్మె కట్టారు.

పల్లెకు కరెంటు వచ్చింది. మట్టి రోడ్లన్నీ సిమెంట్ రోడ్లు అయినయి. ఊర్లోకి కేబుల్ టి.వి.లు, కాన్వెంట్లు స్కూళ్ళు, పాలకేంద్రాలు వచ్చినాయి.

సంజీవయ్యనగర్‌లో ఇంటి ముందున్న వేప చెట్టు కింద నులక మంచం మీద పడుకున్నాడు మేస్త్రీ సూరి. చెట్టు మీద ఒంటరి కాకి ఉండి ఉండి అరుస్తోంది. ఆరిపోయిన బీడీ ముక్కని మళ్ళీ ముట్టించి దమ్ములాగాడు సూరి. చుట్టుపక్కల ఇళ్ళలో ముసలీ, ముతకా తప్ప ఎవరూ లేరు. ఆ ఇళ్ళల్లో కుర్రాళ్ళంతా పొట్టచేత పట్టుకొని పట్టణాలకు వెళ్ళిపోయారు. ఆటోలు నడుపు కుంటూ, బిల్డింగ్ కూలీలుగా తాపీ పనిలో కొంతమంది, హోటళ్ళలో బాయ్స్‌గా, అడ్డా కూలీలుగా ఏదీ దొరికితే అది చేసుకుంటున్నారు. ఇప్పుడు పెద్దపండక్కి తప్ప ఊరు రావడం లేదు.

పెద్దారం నుంచి యమహా మోటార్‌సైకిల్ మీద వచ్చి మేస్త్రీ సూరి ఇంటి ముందు ఆగాడు బండి వీరయ్య. బండి మోతకు లేచి కూర్చున్నాడు సూరి. కంటికి చేయి అడ్డం పెట్టుకుని చూశాడు. ఇప్పుడు చూపు సరిగ్గా ఆనటం లేదు సూరికి.

'' ఏం మేస్త్రీ బాగున్నావా?'' అంటూ బండి స్టాండ్ వేశాడు వీరయ్య.

''ఏదో పనిపడి వచ్చారే వీరయ్యగారు'' అంటూ బీడీ ముక్క ఆర్పేసి లేచి నిలబడి పలకరించాడు సూరి.

''మేస్త్రీ! మా ఊరికి కుళాయిలు వచ్చినాక ఊరు చెరువుతో పనేముంది చెప్పు? దాన్ని వాడక నీరునిలిచి కంపుకొడుతోంది. దాన్ని పూడిపించి పార్కు చెయ్యాలి ఎంతమంది కూలీలను పెడతావో నాకనవసరం... నాలుగైదు రోజుల్లో పనైయిపోవాలి... అడ్వాన్సు ఎంతివ్వమంటావు చెప్పు?'' అంటూ సిగరెట్టు వెలిగించి దమ్ములాగి–

''ఇప్పుడేం పనులు సేపిస్తున్నావేంటి మేస్త్రీ? ముఠాలెటు పంపావేం...ఇళ్ళన్నీ ఖాళీగా ఉన్నాయ్'' అన్నాడు వీరయ్య చుట్టుపక్కల ఖాళీగా ఉన్న ఇళ్లను చూస్తూ. ''ఇప్పుడు మనం చేయించడానికి పనులేం ఉన్నాయండీ? వరినాట్లదగ్గర్నుంచి... కోతల దాకా.. కాలువలు తవ్వడం దగ్గర్నుంచి చెరువులు పూడ్చేదాకా... మనం చేసేది, చేయించేది ఏమీ లేదు...'' అన్నాడు మేస్త్రీ సూరి.

మారుమాట్లాడకుండా మోటార్‌సైకిల్ ఇంజన్ స్టార్ట్ చేసి రేపల్లె వెళ్ళిపోయాడు బండి వీరయ్య జె.సి.బి. ప్రొక్లెయినర్ కోసం. ఆ మోటార్‌సైకిల్ పొగ సూరి మొహాన్ని కమ్మేసింది.

❑

